క్లుప్తంగా

శ్రీగిరిలో మూడో అంతస్తు నిర్మాణ పనులు ప్రారంభం

ఒంగోలు మెట్రో: స్థానిక కొండమీద శ్రీగిరి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో గోశాల అర్చకుల క్వార్టర్ మూడో అంతస్తు నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. శ్రీగిరి వేద పండితుడు పాదిలి భాను ప్రకాశ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించగా, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్, శ్రీగిరి ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్యనిర్వహణ ధర్మకర్త సీవీ రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు లక్ష్మీకుమారి, ఆలూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి గరుడవాహన సేవ



గరుడవాహన సేవలో పాల్గొన్న భక్తులు

ఒంగోలు మెట్రో: స్థానిక కొత్తపట్నం బస్టాండ్ తూర్పుపాలెంలోని అయ్యప్పస్వామి దేవస్థానంలో స్వామివారి ఉత్సవమూర్తులను శనివారం రాత్రి గరుడ వాహనంపై ఊరేగించారు. అత్యంత వైభవంగా నగరోత్సవం నిర్వహించారు. స్వామిమాలలు ధరించిన స్వాములు భక్తిగీతాలు ఆలపిస్తూ నగరోత్సవంలో పాల్గొన్నారు. దేవిదేవతల వేషధారుల నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి కార్యక్రమాన్ని దేవస్థానం చైర్మన్ కాశే వెంకటేశ్వర్లు, పాలకమండలి సభ్యులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

క్రీడాకారునికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న జవహర్, బదరీనారాయణ

చీమకుర్తి: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చీమకుర్తిలో డాక్టర్ బీ జవహర్, చలువాది బదరీనారాయణ చేతుల మీదుగా క్రీడాకారుడు విశ్వసాయికి శనివారం రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. దుబాయ్‌లో జరిగే డాడ్జిబాల్ అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన విశ్వసాయికి ఆర్థిక సాయం అందించి అభినందించారు. క్రీడాకారులను లయన్స్ క్లబ్ ప్రోత్సహిస్తోందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

చెన్నకేశవస్వామికి మాస కల్యాణం

ఒంగోలు మెట్రో: స్థానిక కేశవస్వామిపేటలోని ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానంలో శనివారం చిత్తా నక్షత్రం సందర్భంగా రాత్రి ఏడు గంటల నుంచి ప్రసన్న చెన్నకేశవస్వామి మాస కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాథరావు, సభ్యుడు కుర్రా ప్రసాదుబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామివారి కల్యాణ క్రతువును దేవస్థాన అర్చకులు కె.ఎల్.శర్మ, అవధాని పి.రామనాథాచార్యులు, నాగార్జునదేవ్, శ్రీధర్, కె.రాంబాబు నిర్వహించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలే లక్ష్యం

ఒంగోలు సెంట్రల్: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే బీజేపీ లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామినిశర్మ అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధి బొద్దిలూరి ఆంజనేయులు, పార్లమెంటు కన్వీనర్ సెగ్గం శ్రీనివాసరావు, అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి శివాజీయాదవ్, మీడియా కన్వీనర్ ధనిశెట్టి రాము, కార్యదర్శి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

పులి సుబ్బయ్యకు బాలినేని నివాళులు



సుబ్బయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

అల్లూరు (కొత్తపట్నం): వైఎస్సార్ సీపీ నాయకుడు పులి సుబ్బయ్య గుండెపోటుతో నవంబర్ 25న మృతిచెందగా, శనివారం నిర్వహించిన పెద్ద కర్మకు ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. సుబ్బయ్య భార్య కోటేశ్వరమ్మ, కుమారుడు సురేష్, ఇతర కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. ఏ ఇబ్బంది వచ్చినా తాను ఉన్నానని ధైర్యం చెప్పారు. సుబ్బయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు వీరేపల్లి రామచంద్రారెడ్డి, సర్పంచ్ వంబూరి సూర్యనారాయణ, అల్లూరు ఎంపీటీసీ సభ్యుడు మిట్నసల శాంతారావు, ఉప సర్పంచ్ తాటిపర్తి సుబ్బారెడ్డి, రామలింగారెడ్డి, గరటా రెడ్డి, వెంకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన కల్పించండి



కరవదిలో మాట్లాడుతున్న ఒంగోలు ఈవోఆర్డీ

ఒంగోలు రూరల్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులంతా సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఒంగోలు ఈవోఆర్డీ మారెడ్డి రమణమ్మ సూచించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కరవది చేరుకున్న నేపథ్యంలో స్థానిక సచివాలయ ప్రాంగణంలో శనివారం బహిరంగ సభ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ డి.కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా కన్వీనర్లుగా కార్యదర్శి నాగేంద్రకుమార్, కార్యదర్శి-2 వేమా శ్రీలక్ష్మి వ్యవహరించారు. ఎంపీటీసీ-2 కోమలి, డీఆర్‌డీఏ ఏపీఎం గోపీనాథ్, హౌసింగ్ ఏఈ పృథ్వీ, అగ్రికల్చర్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎలిజబెత్ రాణి, అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, బీజేపీ నాయకుడు యోగయ్యయాదవ్, జిల్లా పార్లమెంట్ ఇన్‌చార్జ్ శగ్గం శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి.వి.శివారెడ్డి తదితరులు ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతిజ్ఞ కార్యక్రమం అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన 2 షీ ఆటోలను లబ్ధిదారులకు అందజేశారు. మెడికల్, అంగన్‌వాడీ స్టాల్స్ ఏర్పాటు చేశారు. అనంతరం మోదీ ప్రసంగాన్ని లైవ్ టెలికాస్ట్ చేశారు.

చేజర్లలో...

చేజర్ల గ్రామంలో సర్పంచ్ చాగంటి రవికుమార్ రెడ్డి అధ్యక్షతన ఇన్‌చార్జ్ కార్యదర్శి రంగారెడ్డి కన్వీనర్‌గా వ్యవహరించగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీవో రమణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొనగా, కరవది పీహెచ్‌సీ డాక్టర్ సుందర్‌ప్రసాద్, అగ్రికల్చర్ ఏడీ ప్రభాకర్ తదితరులు పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

మహిళలకు చీరల పంపిణీ



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న డాక్టర్ జవహర్, బదరీనారాయణ, రాజసులోచన

చీమకుర్తి: మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న మహిళలు, పలువురు వితంతువులకు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బీ జవహర్, చలువాది బదరీనారాయణ, వైఎస్సార్ భారతి సేవాసమితి అధ్యక్షురాలు పాటిబండ్ల రాజసులోచన ఆధ్వర్యంలో శనివారం చీమకుర్తిలో చీరలు పంపిణీ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతి జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొలుత కేక్ కట్ చేసి వైఎస్ భారతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు తాగునీటి వసతి కల్పించండి



బూచేపల్లి వెంకాయమ్మకు వినతిపత్రం అందిస్తున్న గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘ నాయకులు

చీమకుర్తి: గొర్రెలు, మేకలకు తాగునీటి వసతి కల్పించాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘ నాయకులు శనివారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మను కలిసి విజ్ఞప్తి చేశారు. చీమకుర్తిలోని బూచేపల్లి నివాసంలో వెంకాయమ్మను కలిసి వినతిపత్రం అందించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పొలాలకు తీసుకుపోయిన గొర్రెలు, మేకలకు తాగునీటి సదుపాయం లేక ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. చెరువులు, కుంటలలో నీరు లేకపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. ప్రభుత్వ నిధులు లేక జిల్లా పరిషత్ నిధులతో గొర్రెలు, మేకలను పెంచుకునే వారికి బోర్లు వేయించటం, తాగునీటికి తొట్లు నిర్మించడం వంటివి చేయాలని విన్నవించుకున్నారు. జిల్లాపరిషత్ సమావేశంలో చర్చించి తగిన న్యాయం చేస్తానని జెడ్పీ చైర్‌పర్సన్ భరోసా ఇచ్చినట్లు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు గంటా శ్రీరామ్, జిల్లా నాయకులు తిరుపతిరావు, బాలకృష్ణ, రామరాజు, బాలనాగయ్య తెలిపారు.

క్విస్‌లో రైజింగ్ ఆఫ్ ఎన్‌సీసీ ట్రూప్ ప్రారంభం



విద్యార్థులకు సూచనలిస్తున్న రిటైర్డ్ కెప్టెన్ రమణయ్య

ఒంగోలు: స్థానిక క్విస్ ఉన్నత పాఠశాలలో శనివారం రైజింగ్ ఆఫ్ ఎన్‌సీసీ ట్రూప్‌ను ఎన్‌సీసీ స్టాఫ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్విస్ కాలేజీ ఎన్‌సీసీ మెయిన్ ఆఫీసర్, రిటైర్డ్ కెప్టెన్ వైవీ రమణయ్య మాట్లాడుతూ ఎన్‌సీసీ ప్రాధాన్యతను విద్యార్థులు గమనించాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ చిన్నారులను ఎన్‌సీసీలో చేర్పించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. క్విస్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.సూర్యకళ్యాణ చక్రవర్తి, హవల్దార్ జైక్రిషన్ తపా, ఎస్.శ్రీనివాసులు, శ్రేష్టతోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ కె.నాగరాజు, ఏఎం స్వాతి, ఎన్‌సీసీ కేర్ టేకర్ బి.రమాదేవి, గుంటూరు ఎన్‌సీసీ 34 (ఎ) బెటాలియన్ స్టాఫ్ పాల్గొన్నారు.

నారాయణస్వామికి ఘన నివాళులు



నివాళులర్పిస్తున్న సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు

చీమకుర్తి: సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు మాదాల నారాయణస్వామి వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నివాళులర్పించారు. సంతనూతలపాడు మండలం మైనంపాడు గుండ్లవాగు వద్ద గల ఆయన స్థూపానికి నివాళులర్పించి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు ఆర్.మోహన్, నాగరాజు, వైవీ కృష్ణారావు మాట్లాడుతూ హిందూత్వ ఫాసిస్ట్ శక్తులు అధికారంలోకి రాగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి దేశ ఆర్థిక వ్యవస్థను కార్పొరేట్ శక్తులకు తాకట్టుపెట్టారని విమర్శించారు. కార్యక్రమంలో ఎస్.భారతి, ఎం.నరసయ్య, సీహెచ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పేస్‌లో ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం



కార్యక్రమంలో పాల్గొన్న పేస్ కాలేజీ ప్రతినిధులు

ఒంగోలు: స్థానిక పేస్ ఇంజినీరింగ్ కాలేజీలో జాతీయస్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం శనివారంతో ముగిసింది. ఆరు రోజుల పాటు కాలేజీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ఆన్ ×ఎమర్జింగ్ రీసెర్చ్ ఏరియా ఇన్ వీఎల్ఎస్ఐ సిస్టం డిజైన్ అండ్ చాలెంజెస్ : సెమి కండక్టర్-టు-ఎండ్ అప్లికేషన్ అప్రోచ్₹ అనే అంశంపై నిర్వహించారు. ముగింపు సందర్భంగా కాలేజీ సెక్రటరీ డాక్టర్ ఎం.శ్రీధర్ మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులు వారి వ్యక్తిగత అభివృద్ధికి కావాల్సిన అన్ని రకాల శిక్షణ కార్యక్రమాలు, పరిశోధన సామర్థ్యాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి మాట్లాడుతూ ఏఐసీటీఈ న్యూఢిల్లీ, అటల్ వారు ఈ కార్యక్రమానికి స్పాన్సర్‌గా ఉండి తమ కాలేజీలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం తమ కాలేజీ స్థాయిని మరింత పెంచేలా చేసిందన్నారు. వీఎల్ఎస్ఐలో నూతన విషయాలపై అవగాహన పెంపొందించుకునేందుకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కో ఆర్డినేటర్ డాక్టర్ జి.ఎర్రా, ఈసీఈ విభాగం అధిపతి డాక్టర్ ఎం.అప్పారావు, కార్యక్రమ డీన్స్, అసోసియేట్ డీన్స్, ఆర్ఎండీ టీం, ఐక్యుఏసీ టీం, ఇతర కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

డీఆర్‌సీ ఆధ్వర్యంలో పొలం బడి



ఫార్మర్ ఫీల్డ్‌లో సూచనలు చేస్తున్న డీఆర్‌సీ

ఒంగోలు సెంట్రల్: డీఆర్‌సీ ఆధ్వర్యంలో చీమకుర్తి మండలం పాటిమీదపాలెంలో శనివారం ఫార్మర్ ఫీల్డ్ నిర్వహించారు. డీఆర్‌సీ వ్యవసాయాధికారి వి.వి శేషమ్మ, శైలజారాణి పాల్గొని రైతు చీదర్ల కోటయ్య పొలంలో 4వ వారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వరిలో కాండం తొలిచే పురుగు నష్టపరుచు లక్షణాలు, పాము పొడ తెగులు నివారణ చర్యలను సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఇనుపధాతువు లోపం, ఆకుచుట్టు పురుగు, కాండం తొలుచు పురుగు ఉధృతిని గమనించి తగు సూచనలు చేశారు. వీఏఏ శృతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష



కార్యదర్శులతో మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో జాలిరెడ్డి

నాగులుప్పలపాడు: పంచాయతీ స్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై ప్రతి కార్యదర్శి దృష్టి సారించాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని జిల్లా పరిషత్ సీఈవో జాలిరెడ్డి సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షించారు. ఇప్పటి వరకు అమలైన పథకాలు, లబ్ధిదారుల వివరాలు వంటి అంశాలపై సమీక్షించారు. ముఖ్యంగా ప్రస్తుతం జరుగుతున్న వై ఏపీ నీడ్స్ జగన్, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాల కోసం మరింత మెరుగ్గా పనిచేయాలని తెలిపారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కోసం ఇప్పటి వరకు నమోదైన క్రీడాకారుల వివరాలను త్వరితగతిన ఆన్‌లైన్ చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడా అలసత్వం ఉండకూడదని తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో జయమణి, కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యా రంగ విధానాలపై ఆందోళనగా ఉంది

● ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజుల



మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజుల

ఒంగోలు: రాష్ట్ర విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించకపోగా ఉపాధ్యాయులనే దోషులుగా చిత్రీకరించే విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు సీహెచ్ మంజుల అన్నారు. శనివారం స్థానిక ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రకాశం జిల్లా శాఖ సబ్ కమిటీ, రాష్ట్ర కౌన్సిలర్ల సంయుక్త సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బోధనా ప్రక్రియ క్లిష్టతరంగా మారుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితులపై త్వరలోనే రాష్ట్ర విద్యాశాఖమంత్రిని కలిసి సమస్యలను వివరించనున్నట్లు తెలిపారు. అప్పటికీ పరిస్థితుల్లో మార్పు రాకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. రాష్ట్ర కార్యదర్శి బి.రఘుబాబు మాట్లాడుతూ ఇంటిరిమ్ రిలీఫ్ ప్రకటించాలని, విద్యావిధానాలపై, ఉపాధ్యాయుల సమస్యలపై చర్చలు నిర్వహించాలని అన్నారు. సమావేశంలో రాష్ట్ర పూర్వ కార్యదర్శి విజయసారధి, ప్రధాన కార్యదర్శి ఎస్.గురునాథశర్మ, పూర్వ ఉపాధ్యక్షుడు టీ సుబ్బారావు, జిల్లా బాధ్యులు బి.శేషారావు, పి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

శోభాయమానంగా అయ్యప్పస్వామి నగరోత్సవం



అయ్యప్పస్వామి నగరోత్సవంలో పాల్గొన్న శిద్దా రాఘవరావు, సుధీర్ దంపతులు

చీమకుర్తి: స్థానిక హరిహరక్షేత్రంలో అయ్యప్పస్వామి నగరోత్సవాన్ని శనివారం అత్యంత శోభాయమానంగా జరిగింది నిర్వహించారు. ఆలయం వద్దకు అయ్యప్పస్వామిని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులతో పాటు టీటీడీ బోర్డు మెంబర్ శిద్దా సుధీర్, ఆలయ కమిటీ సభ్యులు, శిద్దా కుటుంబ సభ్యులు ఊరేగింపుగా తీసుకొచ్చారు. తొలుత ఆలయంలో అయ్యప్పస్వామికి అభిషేకాలు నిర్వహించారు. నగరోత్సవం సందర్భంగా మహిళలు, చిన్నారులు జ్యోతులను వెలిగించి హారతులు పట్టారు. రాత్రికి జరిగిన అయ్యప్పస్వామి మహాపడిభజనలో అయ్యప్పస్వామి భక్తులతో పాటు సర్వదీక్షా స్వాములు పాల్గొని స్వామివారి కీర్తనలు ఆలపించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ తరఫున ఏర్పాటు చేసిన భిక్షను అందించారు.

12న కేశవక్షేత్రంలో ప్రత్యేక పూజలు

ఒంగోలు మెట్రో: కార్తీక మాసం నిత్య అభిషేకాల్లో భాగంగా ఈ నెల 12వ తేదీ కార్తీక అమావాస్య, నిత్యాభిషేకాలు ముగింపు సందర్భంగా స్థానిక కొప్పోలులోని కేశవక్షేత్రంలో కార్యసిద్ధి ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు సమీర్ కుమార్ తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు విశేష పంచామృతాభిషేకం, అనంతరం స్వామివారికి నూతన వస్త్ర అలంకరణ రజిత ఆభరణాల అలంకరణ, విశేష పుష్పాలంకరణ, సహస్రనామ పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వివరించారు. ఉదయం పది గంటల నుంచి మన్యుసూక్త సహిత మహా హనుమత్ యజ్ఞం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు 30 కేజీల అన్నకోటి ఉత్సవం (తిరుప్పావడి సేవ)లో 30 కేజీల అన్నాన్ని స్వామి ముందు పోసి మహా శాంతి జరుగుతుందన్నారుఉ. భక్తులు పాల్గొనాలని కోరారు.

బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ రివిజన్ చేయాలి



సభలో ప్రసంగిస్తున్న నాయకులు

ఒంగోలు టౌన్: పెన్షన్ రివిజన్ గురించి న్యూఢిల్లీ కేసులో అనుకూల తీర్పు వచ్చినందున కేంద్ర ప్రభుత్వం వెంటనే బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగుల పెన్షన్‌ను రివిజన్ చేయాలని బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ సర్కిల్ కార్యదర్శి డి.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో శనివారం అసోసియేషన్ 20వ వార్షిక మహాసభ నిర్వహించారు. బీఎస్ఎన్ఎల్ వెల్ఫేర్ జిల్లా నాయకుడు ఆర్.నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా, రాష్ట్ర సర్కిల్ అధ్యక్షుడు కేవీఎస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై జరుగుతున్న పోరాటంలో ప్రకాశం జిల్లా నాయకుల పాత్ర గణనీయమైనదని అన్నారు. భవిష్యత్తులో కూడా సంఘటితంగా పోరాటం చేస్తామని తెలిపారు. అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి.బ్రహ్మానందరెడ్డి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. జమ ఖర్చుల వివరాలను పి.తిరుపతిస్వామి సభకు సమర్పించారు. టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ షేక్ అజీద్, అసోసియేషన్ వివిధ జిల్లాల కార్యదర్శులు రామ్మోహనరావు, సూర్యనారాయణ, షేక్ అబ్దుల్ రవూఫ్ ప్రసంగించారు. అనంతరం 20 ఏళ్ల క్రితం పదవీ విరమణ చేసిన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఆర్.నాగేశ్వరరావు, కార్యదర్శిగా బి.బ్రహ్మానందరెడ్డి, కోశాధికారిగా పి.తిరుపతిస్వామి, సహాయ కార్యదర్శిగా మల్లికార్జునరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎన్టీఆర్ కళాపరిషత్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు



కళాకారులను సత్కరిస్తున్న రంగ భూమి సభ్యులు

ఒంగోలు మెట్రో: జిల్లా రంగభూమి కళాకారుల సంఘం, ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతి నెలా రెండో శనివారం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా 78వ నెల కార్యక్రమాలను శనివారం స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో వైభవంగా నిర్వహించారు. ముందుగా నిర్వహించిన సభకు బేతంశెట్టి హరిబాబు అధ్యక్షత వహించగా, కొంతమంది ప్రముఖులకు చిరు సత్కారం చేశారు. రంగభూమి కళాకారుల సంఘం సభ్యుల హాస్యవల్లరి ప్రేక్షకులను అలరించింది. అనంతరం సంగీత విభావరి జరిగింది. నిర్వాహకులుగా అంగలకుర్తి ప్రసాద్, ధేనువకొండ సుబ్బయ్య, జాలాది మోహన్, కె.వి రంగారావు ఎస్.కె. బాబు నల్లమల్లి పాండురంగనాథం, మాకా ఆంజనేయులు వ్యవహరించారు